

నూతన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ కు అందచేసిన సీఈవో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 07 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 139

# కేబినెట్ కూర్పుపై భాజపా కీలక భేటీ

## - టీడీపీ,జెడీయు లకు కీలక పదవులు




(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఇప్పటికే తమ కూటమికి నాయకుడిగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు మోదీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో ఇప్పుడు దేశ ప్రజల దృష్టంతా మంత్రివర్గ కూర్పుపైనే..! ఈసారి మోదీ కేబినెట్లో ఎవరికి చోటు లభించనుంది? మిత్ర పక్షాల్లో ఎవరికెన్ని మంత్రి పదవులు దక్కనున్నాయి అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.క్రమంలోనే కేబినెట్ కూర్పు, కూటమి పక్షాలతో అనుసరించాల్సిన వ్యూహం, తదుపరి కార్యాచరణపై భాజపా కసరత్తు మొదలు పెట్టింది. గురువారం ఉదయం భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో పార్టీ అగ్రనేతలు, ఆరెస్సెస్ కీలక నేతలు భేటీ అయ్యారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటు, మిత్రపక్షాలకు మంత్రివర్గంలో వాటా వంటి అంశాలపై చర్చించారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, ఇతర సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆరెస్సెస్ నుంచి సురేశ్ సోని, అరుణ్ కుమార్, దత్తాత్రేయ హొసబళె పాల్గొన్నారు.ఈసారి ఎన్డీయే కూటమిలో తెదేపా జేడీయూ పార్టీలు కీలకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలకు కేబినెట్లో ప్రాధాన్యం లభించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇక, కర్ణాటకలో జేడీఎస్ కు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నట్లు సమాచారం. ఆ పార్టీ కీలక నేత కుమారస్వామికి వ్యవసాయ శాఖ కేటాయించనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.

### దిల్లీకి ఎంపీలు, సీఎంలు..

ఇక, శుక్రవారం భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. ఇందుకోసం కొత్తగా ఎన్నికైన పార్టీ ఎంపీలంతా ఈ రాత్రికి దిల్లీ చేరుకోవాలని అధిష్ఠానం ఆదేశించింది. అటు భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా రావాలని కోరింది.ఈ సమావేశం అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమివ్వాలని కోరుతూ ఎన్డీయే నేతలంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అధికారికంగా విజ్ఞప్తి చేయనున్నట్లు సమాచారం.

# అర్థవీడులో హత్య




## - గొంతు కోసి మైనర్ బాలికను చంపిన గుర్తు తెలియని దుండగులు

అగ్ని న్యూస్, కంభం: మండల కేంద్రము అర్థవీడు లో పుచ్చకాయల వెంకట రమణారెడ్డి, పద్మ దంపతుల కుమార్తె గురువారం దారుణ హత్యకు గురైంది.రాచర్ల మండలం అనుముల వీడు గ్రామానికి చెందిన పుచ్చకాయల వెంకట రమణారెడ్డి ఉపాధ్యాయుడిగా అర్ధవీడులో పనిచేస్తున్నాడు. రమణారెడ్డికి సంతానం లేకపోవడంతో తన తమ్ముని కుమార్తె అయిన శాన్వి రెడ్డి ని, తన కుమార్తెగా దత్తత స్వీకరించి పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో శాన్వి రెడ్డి (8 సం) సెల్ చూసుకుంటూ ఒక గదిలో ఆడుకుంటుండగా తండ్రి వెంకటరమణ రెడ్డి పొలానికి వెళ్ళగా, తల్లి పద్మ మరో రూంలో పనులు చేసుకుంటూ ఉంది. రమణారెడ్డి గృహానికి రెండు బెడ్ రూములు ఉండగా రెండు బెడ్ రూమ్ లకు ఒకటి ప్రధాన ద్వారం మరొకటి దొడ్డి ద్వారం ఉన్నాయి. మధ్యాహ్న సమయంలో పాప ఉన్న గదిలోకి దొడ్డి ద్వారంలో నుండి వ్యక్తి (లు )లోనికి వెళ్లి పాపను హత్య చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కార్యకర్తలారా అధైర్యపడొద్దు

## - టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలో స్వల్ప ఓట్ల తేడాతో గూడూరి ఎరిక్షన్ బాబు ఓటమి చెందారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు ఎంపీటీసీ దండా వెంకటేశ్వర రెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. పక్కనే ఉన్న ఎరిక్షన్ బాబు అతనిని హత్తుకొని ఓదార్చారు. కార్యకర్తలు అధైర్య పడొద్దని, అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు ధైర్యం చెప్పారు.

## నూతన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ కు అందచేసిన సీఈవో

**మొదటి పేజీ తరువాయి**

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా శాసన సభ్యులుగా ఎన్నికైన వారి జాబితాను గవర్నర్ కు,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం అందచేశారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిఫల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవో లు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీంధర్ కుమార్ తదితరులు రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యుల జాబితాను అందజేశారు.అనంతరం ఎన్నికలు జరిగిన తీరును వివరించారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని శాఖా గ్రంథాలయం లో గురువారం వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించడం, పుస్తకములు చదివించడం,పుస్తక సమీక్ష చేయించడం, చదరంగం నేర్పించడం ,బ్రైన్ గేమ్స్ ఆడించటం జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయం యొక్క ఉపయోగములు, పుస్తక పఠనం వలన వచ్చే ఉపయోగములు ప్రతి విద్యార్థి గ్రంథాలయమును ఉపయోగించుకొనవలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమమునకు కొల్లి విజయలక్ష్మి పాల్గొని ఈ వేసవి విజ్ఞాన శిబిరం వలన విద్యార్థిని విద్యార్థులకు కలిగిన ఉపయోగములను వివరించారు.ప్రతి ఒక్క విద్యార్థి అవకాశం ఉన్నంతవరకు గ్రంథాలయమును ఎక్కువగా ఉపయోగించు కొనవలసినదిగా తెలిపారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రములు అందజేశారు. గ్రంథపాలకులు జి.వి. శివారెడ్డి వందన సమర్పణ తో ఈ కార్యక్రమం ముగించారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

## టీడీపీ యూత్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 13వ బ్లాక్ తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలినీ యూత్ నాయకులు ఘనంగా సన్మానించి కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం డాక్టర్ మౌలాలి మాట్లాడుతూ పార్టీ విజయానికి కార్యకర్తలు చేసిన కృషి మరువలేని దని అన్నారు. నాయకులు అభిమానులు, కార్యకర్తలు ముఖ్యంగా మహిళా సోదరీమణులు సమిష్టిగా పనిచేసి అత్యధిక మెజార్టీ ని చేకూర్చారని కొనియాడారు. పార్టీ కష్ట కాలంలో అండగా నిలిచి పునర్ వైభవం కల్పించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మౌలాలి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 13వ బ్లాక్ యూత్ నాయకులు మేడికొండ వెంకటేశ్వర్లు,పూసల ప్రసాద్, వెంకటరెడ్డి, వేణు కుమార్, నరేంద్ర , వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలు

**- డిప్యూటీ డిఇఓ చంద్రమౌళిశ్వరరావు**

అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక శాఖ గ్రంథాలయం వేసవి శిక్షణ శిబిరం మే 15 నుంచి ఈ నెల 6 వ తేదీ వరకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఈ వేసవి విరామాన్ని సద్వినియోగం చేసుకోటానికి ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచితంగా శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.ముగింపు సభకు ముఖ్య అతిథిగా డిప్యూటి డిఈఓ చంద్రమౌళీశ్వర్, గిద్దలూరు ఎంఈఓ 1 జె వెంకటేశ్వర్లు, ఎంఈఓ 2 కె వెంకటేశ్వర్లు హాజరయ్యారు. వారు గ్రంథాలయం విశిష్టత గురించి పిల్లలకు వివరించారు. గ్రంథాలయం పాలకురాలు ఎన్ ఎం ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరానికి ఫ్యాకల్టీ టీచర్స్ వై పోల్ రెడ్డి, బి రామిరెడ్డి,రిటైర్డ్ టీచర్ డి పార్వతి టీచర్స్ గా ఉన్నారు. రోజు క్విజ్ పుస్తక పఠనం స్పోకెన్ ఇంగ్లీష్ చదవడం చెప్పించి ఆటలు కూడా నిర్వహించారు. ముగింపు సభలో డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయము నాలెడ్జ్ ఆఫ్ గా ఉంటుందని అన్ని విషయాలు తెలుసుకోవచ్చునని పిల్లలకు తెలియజేశారు. రోజు చదువుతూ ఉంటే నాలెడ్జి పెరుగుతుందని అంబేద్కర్ ఎన్నో పుస్తకాలు చదివి రాజ్యాంగాన్ని రచించారని అన్నారు ఈ సభలో మహిళా టీచర్ పార్వతి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం గురించి పిల్లలకు అవగాహన కల్పించి చెట్లను పెంచాలని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా పిల్లలకు బహుమతులు అందజేశారు. విజేతలు జి లలితానంద్ పి సాయి మోహన్ రూప ఎం శరణ్య ఎంవి మాధవి ఎస్ పి ఎన్ శరత్ కుమార్ ప్రేమ స్వరూప్ ఎస్ అభిషేక్ షణ్ముఖ జి లలితానన్ పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి ఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు గ్రంథాలయంలో రోజువారీగా చదువుకునేటువంటి పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గిద్దలూరు లో రెండు దశాబ్దాల తరువాత టిడిపి జెండా



అగ్ని న్యూస్,గిద్దలూరు: మొదట కాంగ్రెస్ కు ఆ తర్వాత వైసిపి కంచుకోటగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గంలో రెండు దశాబ్దాల తర్వాత అశోక్ రెడ్డి టిడిపి జెండా ఎగురవేశారు. 1999లో అప్పటి పిడతల కుటుంబానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి టిడిపి తరఫున గెలిచి టిడిపి జెండా ఎగరేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు టిడిపికి అనుకూలంగా లేని నియోజకవర్గం లో 2024 అశోక్ రెడ్డి టిడిపి జెండా ఎగరవేయడంతో టిడిపి శ్రేణులలో ఉత్సాహాన్ని ఇచ్చింది.

## ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఈవో




అగ్ని న్యూస్, కొమరోలు:మండల విద్యాశాఖ కార్యాలయాన్ని గురువారం డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు తెరుచుకుంటాయని డిప్యూటీ డి ఈ ఓ చంద్రమౌళీశ్వర రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తల్లితండ్రులు తమ పిల్లల్ని చేర్పించాలని,పాఠ్యాంశ పుస్తకాలతో పాటు నోటుపుస్తకాలు డిక్షనరీలు యూనిఫామ్ సంబంధిత స్టేషనరీ తో పాటు మధ్యాహ్నం భోజనం పథకం పిల్లలకు కింద మంచి పౌష్టికాహారాన్ని మరియు స్పోర్ట్స్ మెటీరియల్, స్మార్ట్ టీవీలలో విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు,బొర్రా వెంకటరత్నం పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మ కు 101 టెంకాయలు కొట్టిన టిడిపి మహిళామణులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో గిద్దలూరు నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి గా ముత్తుముల అశోక్ రెడ్డి శాసన సభ్యులుగా గెలుపొందిన సందర్భంగా నల్లబండ బజార్ లో వెలసిన కనక దుర్గమ్మ ఇుడిలో అమ్మవారికి టిడిపి మహిళా నాయకురాలు బొంతా లక్ష్మీదేవి, షేక్ ఫాతిమా ఆధ్వర్యంలో కనక దుర్గమ్మ ఇుడిలో 101 టెంకాయల కొట్టి అమ్మ వారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజక శాసనసభ్యులుగా ముత్తుముల అశోక్ రెడ్డి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉమ్మడి కూటమి తిరుగులేని అఖండ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా టిడిపి కార్యకర్తలు ,అభిమానులు అశోక్ రెడ్డి నాయకత్వంలో గిద్దలూరు అభివృద్ధి పథంలోకి వెళ్తుందని అశోక్ రెడ్డికి చంద్రబాబునాయుడు కి, జనసేనాని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, బిజెపి పార్టీ నాయకులకు జేజేలు పలుకుతూ వారి నాయకత్వాలు వర్ధిల్లాలని విజయోత్సవాలు జరుపుతున్నారు.

## కాశీనాధ్ ను సత్కరించిన అభిమానులు




అగ్ని న్యూస్,మార్కాపురం: జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందిన సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ కు జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఏపీ ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు




అగ్ని న్యూస్, విజయవాడ:కీలక దస్త్రాలను కొందరు ధ్వంసం చేస్తారని నిఘా వర్గాల సమాచారం రావడంతో భద్రతను పెంచారు.ముఖ్యమైన దస్త్రాలు, డేటా ఎవరూ బయటకు తీసుకెళ్లకుండా కాపలా కాస్తున్నారు. మూడు, నాలుగు ఫ్లోర్లలో 24 గంటల పాటు నిఘా పెట్టారు.ఈ నేపథ్యంలోనే ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయాన్ని సౌత్ జోన్ ఏసీపీ రతన్ రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ తేజేశ్వరరావు సందర్శించారు. ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ ఎం.మధుసూధనరెడ్డి, ఫైనాన్స్, పరిపాలన శాఖ లోని ఉన్నతాధికారులతో వారు సమావేశమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో ఫైళ్లు బయటకు వెళ్లేందుకు వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. ఈ-ఫైల్స్, డేటాను తొలగించొద్దని చెప్పారు. దస్త్రాలను జాగ్రత్తగా భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ని



## సన్మానించిన దోర్నాల నాయకులు

అగ్ని న్యూస్, దోర్నాల: తెలుగుదేశం కూటమి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి కి పెద్దదోర్నాల తెలుగుదేశం, జనసేన నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు.శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి తరపున గెలిచిన బుడ్డ రాజశేఖర్ రెడ్డి, శ్రీశైలం లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనార్థం దోర్నాల మీదుగా వెళుతున్న సందర్భంగా నటరాజ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో, పూలమాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి. బట్టు సుధాకర్ రెడ్డి. కొప్పుల సుబ్బారెడ్డి. గుండారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. టిడిపి నాయకులు. ఎస్ .కే. భాష. ఇస్మాయిల్. షేక్ హర్షద్. షేక్ సలావుద్దీన్.జనసేన నాయకులు చిన్న పండు... వెంకటేశ్వర్లు పెద్ద పండు తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.ఆత్మకూరు శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి వ రాట్లాడుతూ ఐదు సంవత్సరాల దుష్టపాలనకి ప్రజలు చరమ గీతం పాడారని ,ఊహించని విధముగా అద్భుతమైన తీర్పును ఇచ్చారని అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో ఏనాడు రుచి చూడనటువంటి విజయాన్నిచ్చిన ప్రజలకు బుడ్డ రాజశేఖర్ రెడ్డి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందని అమరావతి పోలవరం నిర్మాణం దాంతో పాటుగా సంక్షేమం అభివృద్ధి అన్ని జరుగుతాయని ఒక నమ్మకం విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున తెలుగుదేశం కూటమిని గెలిపించాలని ఆయన అన్నారు. అందరికీ అభినందనలు తెలియజేశారు.

# ఈనెల 8న ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం

## - హాజరుకానున్న బంగ్లాదేశ్ ప్రధాని, శ్రీలంక అధ్యక్షుడు



అగ్ని న్యూస్,న్యూఢిల్లీ : దేశ ప్రధానిగా మోడీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నెల 8న సాయంత్రం 8 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మోడీ ప్రమాణ స్వీకారానికి వివిధ దేశాలకు చెందిన తరలిరానున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే హాజరు కానున్నారు. ప్రమాణ స్వీకారానికి హాజ రు కావాల్సిందిగా రణిల్ విక్రమసింఘేను ప్రధాని మోడీ ఆహ్వానించారని ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. వీరితోపాటు భూటాన్, నేపా ల్,పారిషస్ దేశాధినేతలను కూడా ప్రధాని మోదీ ఆహ్వా నించనున్నట్లు తెలుస్తు న్నది.

# రూ. 30 కోట్ల పందెం సొమ్ముతో మధ్యవర్తి మాయం



అగ్ని న్యూస్, భీమవరం: భీమవరం లో పందెం రాయుళ్ళు గగ్గోలు పెడుతున్నారు. పందాలకు మధ్యవర్తిగా ఉన్న వ్యక్తి పరారవడంతో ఏం చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పరిసర ప్రాంతాలలో కోట్లాది రూపాయలు పందాలు జరిగాయి. పందెం రాయుళ్లు ముందుగా పందాలు కాసేటప్పుడు ఓ మధ్యవర్తి సమక్షంలో పందేలు కాస్తారు. పందేలు కోసే ఇద్దరు వ్యక్తులు సంఘటన డబ్బులను మధ్యవర్తి సమక్షంలో ఉంచుతారు. పందెం గెలిచిన తర్వాత మధ్యవర్తి తన కమిషన్ తీసుకుని మిగిలిన పందెం డబ్బులు గెలిచిన వ్యక్తికి ఇవ్వడం జరుగుతుంది.ఆ క్రమంలోనే భీమవరం సమీపంలో రాయలం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద ఇరు పార్టీల పందెం రాయుళ్ళు పెద్ద మనిషిగా ఉంచారు. తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణ జిల్లాలకు చెందిన పందెం రాయుళ్ళు బెట్టింగ్ కోసం తెచ్చిన డబ్బును సదరు మధ్యవర్తి దగ్గర ఉంచి గెలిచిన తర్వాత 5 పర్సెంట్ కమిషన్ తీసుకుని పందెంలో నెగ్గిన వ్యక్తికి మిగతా డబ్బులు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. ఇలా మొత్తం సుమారు 30 కోట్ల రూపాయల పైనే ఆ మధ్యవర్తి వద్ద పందాలు జరిగాయి. ఎన్నికల అనంతరం పందాలు గెలిచిన వ్యక్తులు సంతోషంగా తమకు డబ్బు వస్తుందని ఆశించారు. ఎంతో ఆశగా పందెంలో గెలిచిన డబ్బు కోసం మధ్యవర్తి వద్దకు వెళ్లగా, అతని జాడ ఎవరికీ చిక్కలేదు. దాంతో అతను ఎక్కడికి వెళ్ళాడా అని ఆరా తీశారు. కానీ అతను ఫోన్లు సైతం స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయామని గ్రహించారు.మధ్యవర్తి బంధువులు కుటుంబ సభ్యులు సైతం అతని గురించి సమాచారం తెలియదు అన్నట్లుగా వ్యవహరించడంతో ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో పందెం రాయుళ్లు గగ్గోలు పెడుతున్నారు.ఒకవేళ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయాలన్న పందెం కాయడం చట్ట వ్యతిరేకం. అందుకే ఫిర్యాదు చేస్తే తమ పైనే కేసులు నమోదు చేస్తారేమో అని భయపడుతున్నారు. పందాలు కాసిన వారంతా ఒక గ్రూపుగా ఏర్పడి ఆ మధ్యవర్తి కోసం వెతుకులాట మొదలు పెట్టారట.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# విద్యకు అవరోధమైన జీవో 117 ను రద్దు చేయాలి : ఆపస్ వినతి






అగ్ని న్యూస్, కనిగిరి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం,ప్రకాశం జిల్లా అభ్యాస వర్గ కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వ హించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయు లకు సంబంధించిన దీర్ఘకాలిక ఆర్థిక బకాయిల పై నూతన ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాలాజీ మాట్లాడుతూ విద్యకు ప్రతిబంధకంగా మారిన జీవో 117 రద్దు చేయాలని, నూతన ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, డిఈఓ ఫుల్ లో పండితుల పోస్టులు అప్గ్రేడ్ చేయాలని, 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ స్కీం వర్తింపచేయాలని, మెగా డీఎస్సీ వీలైనంత త్వరలో ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి . దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయు ల సమస్యల పరిష్కారంలో ఆపస్ ముందుంటుందని, జిల్లాలోని ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ పూర్తిచేసిన డి ఈ ఓకి అభినందనలు తెలియజేశారు. జిల్లా గౌరవ సలహాదారు కె.వీరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాజిటివ్ దృక్పథంతో ఉండాలని, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడంలో సహాయకారులుగా పని చేయాలని కోరారు. ఆపస్ ద్వారా సాధించబడిన ఏకీకృత సర్వీసు రూల్స్ ఫలాలను ఉపాధ్యాయులకు అందించాలని, సిపిఎస్ రద్దు కు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని, ఈ హెచ్ ఎస్ పథకాన్ని సరిచేసి సక్రమంగా వినియోగం లోకి తేవాలని, ఏపీ జి ఎల్ ఐ మిస్సింగ్ క్రెడిట్ లను గత షెడ్యూల్ ఆధారంగా వారే పరిష్కరించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభరి కే వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే ప్రకాష్, కె మాధవ శర్మ, జిల్లా బాధ్యులు కే. శంకర్రావు, బివిఎస్ గుణ ప్రసాద్ వై . కోటేశ్వరరావు కే నరసింహ యం.ఎన్.కే శర్మ ,వి.మార్కండేయులు శంకర్,ఆర్. పవన్ కుమార్ జిల్లా, మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth

07 శుక్రవారం , జూన్ 2024

# మెగాస్టార్ చిరంజీవి గృహం లో

## ఆయన సోదరుడు జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్...


















08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)